సమ్మె కాలపు ఒప్పందాల అమలుకు జిఓ

- ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మునిసిపల్ కార్మికుల 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాల అమలుకు జీఓలు జారీ చేయాలని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఅండ్ డిఎంఎ పి.సంపత్ కుమార్‌ను వడ్డేశ్వరంలోని డైరక్టరేట్‌లో ఫెడరేషన్ నాయకులు శుక్రవారం కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మునిసిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు జీఓఎంఎస్ నెంబరు 36 తేదీ 01.03.2024 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కాంట్రాక్టు వర్కర్స్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్ట్ -1970 ప్రకారం శాశ్వత స్వభావం కలిగి ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్న మునిసిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. వాహనాల మరమ్మతుల భారాన్ని కార్మికులపై నెట్టవేసే ధోరణి మారాలని, డిపార్టుమెంట్ ద్వారా వాహనాల మరమ్మతుల చేయించాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు అదనపు పనులు కేటాయించిన సమయాల్లో తప్పనిసరిగా టిఎ, డిఎలు చెల్లించాలన్నారు. సిటీ బస్ సర్వీసులు ఉన్న ప్రతి పట్టణంలో పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ కార్మికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి బి.ముత్యాలరావు, కోశాధికారి ఎస్ జ్యోతిబసుల నేతృత్వంలోని ప్రతినిధుల బృందం వినతి పత్రం అందజేశారు.

సిఐడి మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఐడి మాజీ చీఫ్ ఎన్ సంజయ్ (1996 బ్యాచ్) సస్పెన్షన్‌ను ప్రభుత్వం పొడిగించింది. ఈ సస్పెన్షన్‌ను 31.05.2025 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏది ముందైతే దానిని పరిగణనలోకి తీసుకోవాలని రివ్యూ కమిటీ పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆయనపై పలు అభియోగాలు రావడంతో 2024 డిసెంబరు 3న ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆల్ ఇండియా సర్వీసెస్ (ఐపిఎస్) ఆల్ ఇండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ ఉల్లంఘన-1968, ఆల్ ఇండియా సర్వీసెస్ (క్రమశిక్షణ అప్పీల్) రూల్స్ 1969 సస్పెన్షన్ రూల్ 3(1) కింద సంజయ్‌ను ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్‌లో ఉంచింది. సస్పెన్షన్‌పై ఐపిఎస్‌ల కేసుల సమీక్ష కోసం ప్రభుత్వం రివ్యూ కమిటీని నియమించింది. కమిటీ సూచనల మేరకు తాజాగా ఆయన సస్పెన్షన్‌ను పొడిగించింది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

వేలం క్యాటలాగ్ నెం.: CAT-PARK-00068

లాటు నెం./ క్యాటగిరి నెం.: PARKING-WAT-TIU-MX-115-23-2 (పార్కింగ్-మిక్స్డ్)

వివరణ: వాల్తేరు డివిజన్‌లో తిలారు రైల్వే స్టేషన్ వద్ద టూ వీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ వాహనములు కొరకు పార్కింగ్ లాటు (స్థలం).

లాటు ప్రారంభ తేదీ & సమయం: 01.02.2025న 1100 గంటలు. లాటు ముగింపు తేదీ & సమయం: 01.02.2025న 1130 గంటలు.

కనీస పెంపుదల (%): 0.2%. లాటు స్టేటస్: ప్రచురించిన క్యాటలాగ్ నందు కొత్తది.

పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్ www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ కమ్మర్షియల్ మేనేజర్, వాల్తేరు

PR-938/P/24-25

చట్టసభల్లోనూ బిసిల రిజర్వేషన్‌కు కృషి

బిసిల సమావేశంలో సిఎం చంద్రబాబు

వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు, పట్టువస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, పెనుగొండ, ఆచంట

బిసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడంతో రాజకీయంగా పైకి తీసుకొచ్చిన ఘనత టిడిపిదేనని, కేంద్రంతో పోరాడి బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చేలా భవిష్యత్తులో పోరాడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో మండల కేంద్రమైన పెనుగొండలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సిఎం చంద్రబాబు అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన బిసిలైన శెట్టిబలిజ, గౌడ, ఇతర ఉపకులాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. వారి నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అంటేనే బిసిల పార్టీ అని, వార్కి పదవులు ఇచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో బిసిలకు మరిన్ని పదవులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. 2047 విజన్‌తో ముందుకు వెళు

వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సిఎం చంద్రబాబు

న్నామని, రానున్న కాలంలో గీత కులాలకు స్వర్ణ భవిష్యత్తు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా గురుపీఠం నిర్మాణానికి సిఎం శంకుస్థాపన చేశారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్య సాధనలో ఆర్య వైశ్యులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. సిఎం వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, టిజి భరత్, పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

కలెక్టర్ల సదస్సు వాయిదా ?

- ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీల ఎన్నికల నేపథ్యంలో ఈ నెలలో జరగాల్సిఉన్న కలెక్టర్ల సదస్సు వాయిదా పడే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఎన్నికల కోడ్ ఉండటంతో వివిధ పథకాలపై పూర్తిస్థాయిలో చర్చించి, ఆదేశాలు జారీ చేయడం సాధ్యం కాదన్న అభిప్రాయం అధికారుల్లో వ్యక్తమవుతోంది. అటువంటి ఆదేశాలు జారీ చేస్తే అది ఎన్నికల కోడ్ ఉల్లంఘనగా భావించే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో కలెక్టర్ల సదస్సును వాయిదా వేసుకోవాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సమాచారాన్ని కలెక్టర్లకు కూడా చెప్పినట్లు ప్రణాళిక శాఖ అధికారి ఒకరు తెలిపారు. అయితే ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి అనుమతి కోరాలన్న ఆలోచన కూడా ప్రభుత్వ వర్గాల్లో ఉన్నట్లు సమాచారం. ఎన్నికల కోడ్ మార్చి ఎనిమిదో తేదీ వరకు ఉంటుంది. ఈ మధ్య కాలంలోనే శాసనసభ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. అందుకే కలెక్టర్ల సదస్సు ఏప్రిల్ తరువాతే నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఎక్కువకాలం శాసనసభ సమావేశాలు

శాసనసభ సమావేశాల నిర్వహణను ఈసారి ఎక్కువ కాలం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు యోచిస్తున్నారు. ఫిబ్రవరి మూడు లేదా నాలుగో వారంలో సమావేశాలు ప్రారంభించి కనీసం 20 నుంచి 25 పని దినాల్లో చర్చలు ఉండేలా చూడాలని భావిస్తున్నారు. ప్రధానంగా ఈసారి సభలో ప్రతిపక్ష సభ్యులు అతి తక్కువగా ఉండడం, వారు కూడా శాసనసభకు వచ్చే అవకాశాలు లేకపోవడంతో మొత్తం సమావేశాలు టిడిపి కూటమి సభ్యులతోనే నిర్వహించనున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగే తొలి బడ్జెట్ సమావేశాలు కావడంతో ప్రతి ఒక్క సభ్యునికీ సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. తద్వారా వారివారి నియోజకవర్గాల్లో ఎలా మసలుకోవాలి, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా ప్రజల్లోకి తీసుకువెళ్లలన్నదానిపైనా వారిలో అవగాహన పెంచినట్లు అవుతుందని సీనియర్ మంత్రి ఒకరు పేర్కొన్నారు.

బడ్జెట్‌లో 'వెలిగొండ'కు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

- అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

ప్రజాశక్తి-మార్కాపురం (ప్రకాశం జిల్లా)

వెలిగొండ ప్రాజెక్టు పనుల కోసం, ముంపు గ్రామాల్లోని నిర్వాసితులను మెరుగైన ప్యాకేజీతో ఆదుకునేందుకు వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలని అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రకాశం జిల్లా మార్కాపురంలోని పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ కమిటీ కో-ఆర్డినేటర్ డికెఎం రఫీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి సోమయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సయ్యద్ జావీద్ అన్వర్ తదితరులు మాట్లాడారు. పశ్చిమ ప్రకాశం గత ఏడు దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతూనే ఉందని తెలిపారు. పెద్దఎత్తున జరిగిన పోరాటాల ఫలితంగా నాటి పాలకులు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. 28 సంవత్సరాలు దాటినా నేటికీ ప్రాజెక్టు పూర్తికాకపోవడం దారుణమని తెలిపారు. ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు మాత్రమే

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సోమయ్య

వెలిగొండ ప్రాజెక్టును టిడిపి, వైసిపిలు ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు. ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, కృష్ణా జలాలు పారిస్తే 4 లక్షల 38 వేల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీటి అవసరాలు తీరుతాయని తెలిపారు. ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. నిర్వాసితులకు వెంటనే మెరుగైన ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపిజె రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎ రజాక్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి షేక్ భాషా తదితరులు పాల్గొని మాట్లాడారు.

బిజెపితో ప్రజాస్వామ్యం ఖూనీ

- మార్చి 23 నుంచి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచార ఉద్యమం
- విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం
- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

కేంద్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతోన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, దీనికోసం వామపక్ష, లౌకిక పార్టీలతో కలిసి పని చేస్తామని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా తెలిపారు. విశాఖలో రెండు రోజులపాటు జరిగిన సిపిఐ జాతీయ కార్యవర్గ సమావేశాల అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి ప్రజావ్యతిరేక పాలనపై భగత్‌సింగ్ వర్ధంతి అయిన మార్చి 23 నుంచి అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్తంగా రాజకీయ ప్రచార ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. దీనిలో భాగంగా జాతాలు, ప్రదర్శనలు, సభలు, సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. దేశంలో ప్రజల

మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

మధ్య ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటే కేంద్రంలో బిజెపిని అధికారం నుంచి గద్దె దించాలన్నారు. దేశంలో ప్రస్తుతం సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని, విదేశీ అప్పు 700 బిలియన్ డాలర్లకు చేరుకుందని, రూపాయి విలువ భారీగా పడిపోతోందని తెలిపారు. నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. బిజెపి చెప్తున్న వికసిత భారత్ ఎక్కడా కనిపించడం లేదని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరించి కార్పొరేట్ల సేవలో మునిగితేలుతోందని, కార్పొరేట్ల రుణాలను మాఫీ చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. రైతు ప్రయోజనాలకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. బిజెపి పాలనలో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి పెనుముప్పు పొంచి ఉందని, దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణకు సిపిఐ పూర్తిగా వ్యతిరేకమని, కార్యవర్గ సమావేశాల్లో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ.. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించబోమని కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదన్నారు. సొంత గనులు ఇస్తామని చెప్పలేదని, స్టీల్‌ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించలేదని తెలిపారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగంలో కుంభమేళా ప్రమాదాలపై ప్రస్తావన లేదన్నారు. సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అజీజ్ పాషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ మూర్తి, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT GAJUWAKA
O.S.332/2023

Between:
M/s. The Federal Bank Ltd.,
Rep. by its Branch Head & Manager. ... Plaintiff

And
1) Miss. Anju K.Abraham,
2) Sri K.V.Abraham. ... Defendants

To
1) Miss Anju K. Abraham, D/o.K.V.Abraham, residing at D.No. 24-38-19, Vinayaka Nagar, VUDA Colony, Pedagantyada, Visakhapatnam-44.
2) Sri K.V. Abraham, S/o K.V.Varghese, residing at D.No. 24-38-19, Vinayaka Nagar, VUDA Colony, Pedagantyada, Visakhapatnam-44.

The plaintiff filed the above suit against the defendants to recover the suit amount and the suit is posted to 18-02-2025 to the appearance of you.
please take notice that the above suit stands posted to 18-02-2025 to your appearance before the Hon'ble court at 10.30 A.M. on 18-02-2025 inperson or through duly instructed Advocate in the above appeal, failing which the said appeal will be heard and determined ex-parte.
By order of the Hon'ble Court.

Sd/- M. PATTABHI RAMA RAO,
L. Madhavi, J. Hema Nikhitha,
Advocates,
Gajuwaka, Visakhapatnam-26.
Mobile: 9246625602
Visakhapatnam,
23.01.2025

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం : ఐఎన్‌టియుసి

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రమాదం నుంచి కాపాడాలని ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి ఎం రాజశేఖర్ కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 1450వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో పలు కార్మిక సంఘాల నేతలు కూర్చున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేందుకు కేంద్ర ఉక్కు మంత్రి కుమార్‌స్వామి, సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ రాకను కార్మిక సంఘాలుగా స్వాగతించినట్లు తెలిపారు. మంత్రులు చెప్పిన మాట ప్రకారం కార్మికులు కష్టించి పని చేసి ఆగస్టులో మూడవ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించుకుంటామని చెప్పారు. మంత్రులు చెప్పిన మాట ప్రకారం విశాఖ ఉక్కుకు అన్ని విధాలా సహకరించి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడాలని కోరారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు నీరుకొండ రామచంద్రరావు, అయోధ్యరామ్, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

నిరాశ మిగిల్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి పర్యటన : సిపిఎం

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి, సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, కేంద్ర ఉక్కుశాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రీ విశాఖ ఉక్కు పర్యటన కార్మికులకు, విశాఖ ప్రజలకు నిరాశను మిగిల్చిందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్, జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటరావు, యు.రాజులతో కలిసి పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ స్ట్రాటజిక్ సేల్ నిర్ణయం రద్దు అస్పష్టంగానే ఉందని, స్టీల్‌ప్లాంట్ నష్టాలకు ప్రభుత్వ లోపాలను అంగీకరిస్తూనే, ఇటీవల కేంద్రం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీతోనే స్టీల్‌ప్లాంట్ సమస్యను పరిష్కరించినట్లుగా మంత్రి ప్రకటన ఉందని చెప్పారు. ప్లాంట్‌ను లాభాల బాట పట్టించే బాధ్యత స్టీల్ యాజమాన్యం, కార్మికులపై పెట్టారన్నారు. విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించకుండా ప్లాంట్ ఎలా లాభాల బాట పడుతుందని ప్రశ్నించారు. గత నాలుగు నెలలుగా సగం జీతాలతో కష్టపడి ఉత్పత్తి చేస్తున్న విశాఖ ఉక్కు కార్మికులను మంత్రి అభినందిస్తూనే పూర్తిస్థాయి జీతాలు పొందేందుకు మరో 3 నెలలు వేచి చూడాలని ప్రకటించడం ఆందోళనకరమని అన్నారు. విశాఖ ఉక్కును విలీనం చేసుకునేందుకు సెయిల్ అంగీకరించడంలేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి శ్రీనివాసవర్మ ప్రకటించడం ప్రజలను వంచించడమేనని విమర్శించారు. విశాఖ ఉక్కును పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపిస్తామని ప్రకటించి, రెండోవైపున ఉత్పత్తి కారకులైన ఆఫీసర్లు, పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులను పెద్దఎత్తున తొలగింపునకు పూనుకుంటోందని తెలిపారు. కార్మికులను భారీగా తగ్గించి పూర్తి ఉత్పత్తి ఎలా సాధించగలదని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులు మూడు నెలల్లో ప్రారంభించేందుకు, గనులు కేటాయింపునకు తహతహలాడుతున్నారన్నారు. విశాఖ ఉక్కుకు గనుల కోసం, సెయిల్‌లో విలీనం కోసం ఎందుకు కేంద్రాన్ని అడగటంలేదని నిలదీశారు. యువగళం పాదయాత్రలో విశాఖ ఉక్కుకు సొంతగనులు కేటాయించాలని డిమాండ్ చేసిన నారా లోకేష్ మంత్రి అయ్యాక సొంతగనులు అంశం అర్థంలేదని ప్రకటించడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు స్ట్రాటజిక్ సేల్ నిర్ణయం రద్దు, సెయిల్‌లో విలీనం, సొంత గనులు కేటాయిస్తూ ప్రకటన చేయాలని, నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పన, కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కరించేలా రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నేతలు కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రా యాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు దైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ BAJAJ FINSERV

నమోదిత కార్యాలయం: ఆఫ్ పూణె-అహ్మద్‌నగర్ రోడ్డు, విమన్ నగర్, పూణె-411014
శాఖా కార్యాలయం : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు, 4-2-24, సునీల్ బిల్డింగ్, ఏ టు జెడ్ మెగా ఎంపోరియం పైన, ప్రకాశం రోడ్, మెయిన్ రోడ్, తుని - 533401, ఆంధ్రప్రదేశ్.
అధీకృత అధికారి వివరాలు : పేరు: ఎందూరి కుమార్, ఇ మెయిల్ ఐడి: yenduri.kumar@bajajfinserv.in
మొబైల్ నం. : + 91 7799468198

అనుబంధం-4-ఎ (రూల్ 8(6) నిబంధనను చూడండి)

సర్ఫాసీ యాక్ట్ 2002 క్రింద ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ('యాక్ట్') క్రింద స్థిర అసెట్స్ విక్రయం.

క్రింద వివరించబడిన సెక్యూర్డ్ అసెట్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్) కి తనఖా పెట్టారని, చట్టం యొక్క నియమాల క్రింద బిఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువనంతకంతదారు ద్వారా స్వాధీనం చేసుకున్నారని దీని ద్వారా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారులు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడుతోంది. దిగువ వివరించిన విధంగా చెల్లించాల్సిన మొత్తంతో పాటు వర్తించే తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైన వాటి రికవరీ కొరకు వేలం ద్వారా విక్రయించబడుతుంది.
క్రింద వివరించబడిన సెక్యూర్డ్ అసెట్‌ను సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ ('ది రూల్స్') యొక్క రూల్ నం.8 మరియు 9 క్రింద ఇక్కడ దిగువ వివరించబడిన విధంగా చెల్లించాల్సిన మొత్తంతో పాటు వర్తించే తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైన వాటి రికవరీ కొరకు వేలం ద్వారా విక్రయించబడుతుంది.

ఇ. వేలం వివరాలు

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	1) రమణ ఏజెన్సీస్, దాని ప్రొప్రైటర్ ద్వారా, పాలూరి శివ, నివాసం: సర్వే నెం.145, షాప్ నెం.01, శ్రీ ప్రకాష్ స్కూల్ ఎదురుగా, పి.ఎల్.పురం విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531126. అలాగే ఇక్కడ: నివాసం: సర్వే నెం.58/11, హనుమాన్ విగ్రహం దగ్గర, ఉద్దండపురం (వి& పి), నక్కపల్లి (మం), విశాఖ జిల్లా, (ఆం.ప్ర)-531126. 2) పాలూరి శివ తండ్రి పాలూరి దొంగబాబు, 3) రెడ్డి స్వాతి అలాగే పాలూరి స్వాతి ఐర్ర పాలూరి శివ అని కూడా పిలుస్తారు, ఇరువురు 2 & 3 నివాసం : నెం.3-78 ఉద్దండపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 531126
రుణ ఖాతా నెంబరు	P6I3PBL3306635
సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధ డిమాండ్ నోటీసు తేది & మొత్తం	నోటీసు తేది : 21 అక్టోబర్; 2023 డిమాండ్ మొత్తం : రూ. 33,37,978/-
03.01.2025 నాటికి బాకీపడిన మొత్తం	23.01.2025 నాటికి రూ. 39,56,081.82/- (రూపాయలు ముప్పైతొమ్మిది లక్షల యాభైఆరువేల ఎనభైఒకటి & ఎనభైరెండు పైసలు)
స్థిరాస్తికి సంబంధించిన వివరణ	సర్వే నెం.58/11, హనుమాన్ విగ్రహం దగ్గర, ఉద్దండపురం (వి& పి), నక్కపల్లి (మం), విశాఖ జిల్లా, ఆం.ప్రలోని స్థలం మొత్తం భాగం, విస్తీర్ణం 272 చ.గ.లు. సరిహద్దులు : తూర్పు: రోడ్డు, పడమర: పి.శ్రీను & దివానం స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రామల మన్నియ్య ఇల్లు.
రిజర్వు ధర : రూ.లలో	Rs.59,22,800/-
ఈఎండి	Rs.5,92,280/-
ఇ-వేలం తేది మరియు సమయం	04/03/25 11:00 am to 1:00 pm
ఇ-వేలం పోర్టల్	https://bankauctions.in
ఈఎండి సమర్పించు చివరి తేది	27/02/25
బిడ్ పెంపుదల మొత్తం రూ. లలో	Rs.25,000/-
ఆస్తి తనఖీచేయు తేది	ముందస్తు అనుమతితో పని రోజుల్లో 01.02.25 నుండి 28.02.25న ఉ. 10 గం.ల నుండి సా. 5.0 గం.లు

ఏదైనా కారణం వల్ల ఇక్కడ షెడ్యూల్ చేయబడిన తేదీలో వేలం విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అభ